# ఘనంగా భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) 70వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

కరీంనగర్ జులై 23(వాయిస్ టుడే )కరీంనగర్ లో బి ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్లోని ఇండస్ట్రియల్ పార్క్ , టవర్ సర్కిల్ లో కార్మికులు జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ 1955 వ సంవత్సరంలో మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ పట్టణంలో బిఎంఎస్ పురుడు పోసుకుని నేడు భారత దేశంలో అతిపెద్ద కార్మిక సంఘం గా గుర్తింపు పొందినదన్నారు. మానవీయ దత్తోపంత్ తెంగడి ముందు చూపు తో బిఎంఎస్ ఇంతటి స్థాయికి చేరుకుందని, వ్యవస్థాపకుడైన తెంగడి కార్మికులంతా స్మరించు కోవాలన్నారు. 69 సంవత్సరాల కాలం లో బి ఎం ఎస్ దేశ వ్యాప్తంగా సిద్ధాంతం పరంగా పని చేసి అనేక మంది కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో సఫలమై నేడు కార్మికుల గుండెల్లో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుల శ్రవణ్ , నక్క అరుణ్, ఎండి సుల్తాన్, జి శివరామకృష్ణ , రేణిగుంట శంకర్, రమణ, భాను, నర్సయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు





## తోటి స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేసిన 1994-1995 పూర్వ విద్యార్థులు

వాయిస్ టుడే జులై 23 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా,ప్రజ్ఞాపూర్ లో కలసి చదువుకున్న తోటి మిత్రుడైన బింగి నర్సింలు వాళ్ళ కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి బాగాలేనందున,నర్సింలుతో పాటు చదువుకున్న ఎస్ ఎస్ సి 1994-1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలసి నర్సింలు కూతురు పేరు మీద 33 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాసిట్ చేసి,మానవత్వం చాటుకున్నారు.అనంతరం నర్సింలు కుటుంబానికి బాండు అందించారు.వారు మాట్లాడుతూ 1994-1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరం కలసి ఈ సహాయం చేయడం జరిగిందని అన్నారు.ఆ దేవుడు ఇచ్చిన దాంట్లో ఎంతో కొంత ఆపదలో ఉన్న వాళ్లకు సహాయం చేయడం వలన మనసుకి ఎంతో ఆనందం,సంతృప్తి,కల్గుతుందని,అందరు బాగుండాలి అందులో మనముండాలి అని ఈ సందర్బంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి.నరేష్ గౌడ్,డి.బిక్షపతి,కే.ఉప్పలయ్య,కే.చిన్న ఉప్పలయ్య ,ఎండి.జాహంగీర్,దువ్వల బిక్షపతి యాదవ్,యాదగిరి,బింగి రవి, పర్శరాములు,పి.రాజు,తదితరులు ఉన్నారు.



## శిథిలావస్థకు చేరిన కాసిపేట పశు వైద్యశాల

### హెల్మెట్ ధరించి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూలై 23 2024 (వాయిస్ టుడే) : పశు వైద్యశాలలో విధులు నిర్వహించాలంటే హెల్మెట్ ధరించి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం పశు వైద్యాధికారి తిరుపతి అన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని పశు వైద్యశాల శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే వర్షపు నీరు గోడల నుండి కారుతుందని గత ఆరు సంవత్సరాల క్రితమే స్టోర్ రూమ్ లో పై పెచ్చులు ఊడి కింద పడడం జరిగిందని అప్పటినుండి స్టోర్ రూమ్ కి వెళ్లాలంటే హెల్మెట్ ధరించి వెళ్లాల్సి వస్తుందని ఆయన తెలిపారు. నిన్నటి రోజున అటెండర్ తన రూమ్ కు వెళ్లి కిటికీలు తెరిచి వస్తుండగా బిల్డింగ్ పైకప్పు వుడి తన టేబుల్ పై పడి ఉందని అన్నారు. విధులు నిర్వహించాలంటే ప్రాణ భయంతో రోజు వనికి పోతున్నామని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యశాలకు పట్టిష్ట భవనం నిర్మించాలని కోరారు.

## ఎర్రపప్పు గింజలతో చంద్రశేఖర్ ఆజాద్ చిత్రాన్ని చిత్రించి దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

వాయిస్ టుడే జూలై 23 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) మీ నరాల్లో రక్తం మరగకపోతే మీ నరాల్లో ప్రవహించేది రక్తం కాదు నీళ్లు అన్న చంద్రశేఖర్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ఎర్రపప్పు గింజలను ఉపయోగించి ఆజాద్ చిత్రాన్ని అత్య అద్భుతంగా చిత్రించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించి దేశభక్తిని చాటుకున్నాడుసిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ అంటే చరిత్ర కాదు భారతీయ యువత త్యాగాలకు ప్రతిరూపం అన్నారు. స్వరాజ్యేచ్ఛతో 15 ఏళ్ళ వయసులోనే స్వతంత్ర సంగ్రామంలోకి అడుగిడి చంద్రశేఖర్ ఆజాద్గా మారి, 24 ఏళ్ళ వయసులోనే దేశం కోసం అమరుడైన ఆ మహనీయుని బాటలో నడవాలన్నారు. గత సారి ఆజాద్ చిత్రాలను అవాలతోనూ, సబ్బుబిళ్ల మీద చిత్రించి దేశభక్తిని చాటుకున్నాడు.




## రుణమాఫీ వచ్చిన రైతుల నుండి ఫిక్స్ డిపాజిట్లు చేయటం సరికాదు

### మాఫీ అయిన రైతులకు మొత్తం డబ్బులు ఇవ్వాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



వాయిస్ టుడే జులై 23 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి): రుణమాఫీ జరిగిన రైతుల నుండి బ్యాంక్ అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించడం సరికాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ ముందు రుణమాఫీ జరిగిన రైతుల నుండి బ్యాంకు అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించడాన్ని నిరసిస్తూ రైతులతో కలిసి ధర్నా నిర్వహించి బ్యాంక్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ జరిగిన రైతులు బ్యాంకు లో డబ్బులు తీసుకోవడానికి వస్తే వాళ్లను బలవంత పెడుతూ బ్యాంకు అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించుకుంటున్నారని తెలిపారు. అప్పు మాఫీ కావడంతో పెట్టుబడుల కోసం డబ్బులు తీసుకువెళ్తున్న రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని బ్యాంక్ హెచ్చరించారు. ఎలాంటి షరతులు లేకుండా మాఫీ జరిగిన రైతులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, నాయకులు బక్కేల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం, ఉల్లంపల్లి సాయిలు, నీల బిక్షపతి, ఆరుట్ల రవి, తాడూరు మహేందర్, కానుగుల రాజు, రాజేశం, నరెడ్ల నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా 23(వాయిస్ టుడే) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి వైద్యులు అనుదీప్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ పరిధిలోని తొమ్మిది ఆరు వార్డులలో వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి డెబ్బై నాలుగు మంది ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యురాలు సింధుజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని నీరు నిలువ లేకుండా చేసుకోవాలని కోరారు. నీటి నిల్వతో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు సంక్రమిస్తాయని పేర్కొన్నారు. ఇంటి ఆవరణలో ఎలాంటి పనికిరాని వస్తువులలో నీటి నిలువలను ఎప్పటికప్పుడు తీసివేసి శుభ్రంగా ఉంచాలని ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే జాగ్రత్తలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రెడ్డి తో పాటు రోజా ఏఎన్ఎం సరస్వతి వార్డు ఆఫీసర్లు వినోద్ శ్రావణ్ ఆశా కార్యకర్తలు పెరిక మరియమ్మ దామెర రమాదేవి కే స్వప్న రమాదేవి తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం



కరీంనగర్ జులై 23(వాయిస్ టుడే )ఎలగందుల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకి రుణమాఫీ ప్రకటించిన సందర్భంగ గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది, అనంతరం రైతులకు స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , రైతులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుండ మల్లేశం , గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే మల్లేశం, మాజీ సర్పంచ్ నిమ్మల అంజయ్య , మంగళపల్లి శంకరయ్య , బోనాల లక్ష్మణ్, గిర్ర రమేష్, జెట్టి సత్యనారాయణ, బోనాల కరుణాకర్ , జంగిలి రమేష్, బోనాల అశోక్, జనగం రాజు, కాడే ప్రశాంత్, గొట్టే రేణుక రవి, జంగిలి మల్లయ్య, మిట్ట ఒదయ్య, రైతులు రాచకొండ పరశురాం, జుట్టు వెంకటయ్య, బోనాల శ్రీనివాస్, శెట్టి రాములు, ఉస్మాన్, ఈరవేణి శ్రీనివాస్, గుండ వెంకటి, నిమ్మల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### నిరుద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలి

### తహాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 23: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహాసిల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మార్పు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,గ్రూప్ 1 గ్రూప్ 2 పోస్టులను పెంచి పరీక్షలు నిర్వహించాలనన్నారు. నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను, స్లీపర్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.హామీలు అమలు చేసేంతవరకు నిరుద్యోగుల పక్షాన బీజేవైఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఆఫీస్ సబార్డినేటర్ చేకూటి అనుష్ యాదవ్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానుక కుమార్ యాదవ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బాలకిషన్, పొన్నవేని సురేష్, బీజేవైఎం మండల కార్యదర్శిలు ఎలేందర్, చందు, బిజెపి మండల సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్, బిజెవైఎం నాయకులు గంట చరణ్, నవీన్ నాయక్, పొన్నం పవన్, నవీన్, శ్రీకాంత్, నిమ్మల సాయి, బాబు తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### లేకుంటే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

### భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 23 : కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, ఈ విద్యా సంవత్సరం మొదలై రెండు నెలల గడుస్తున్న ఇంతవరకు విద్యార్థుల సమస్యల మీద విద్య వ్యవస్థ పైన ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. అధికారంలోకి రాకముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,వెంటనే విద్యశాఖ మంత్రిని నియమించాలని అన్నారు. కొన్ని కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు టీసీలు కూడా ఇవ్వడంలేదని, విద్యార్థులు పై చదువులకు వెళ్ళలేకపోతున్నారని తెలిపారు.రేపు నిర్వహించబోయే బడ్జెట్ సమావేశాలలో విద్యార్థులకు బడ్జెట్ లో 30% కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 5 లోపు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ ను విడుదల చేయాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు కోడం వెంకటేష్, రుద్రవేణి సుజిత్,వావిలాల సాయి,శ్రీనివాస్,కోడి రోహిత్, సాయి,మూడం సాయి,బైరాగిని హర్షిత్, మిర్యాల సంపత్, సిద్ధార్థ, కరోల అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.